NAMASTHETELANGAANA.COM ePaper

# పాలిటెక్నిక్‌లో ఇన్‌స్టంట్ పరీక్షలు

- ఏప్రిల్ నుంచి అమలుకు సాంకేతిక విద్యాశాఖ యోచన
- ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలకు వర్తింపు
- ఒక్క సబ్జెక్టులో ఫెయిలైన విద్యార్థులకు సదవకాశం



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రెండు దశాబ్దాల క్రితం తీసేసిన ఇన్‌స్టంట్ పరీక్షల విధానం మళ్లీ తెరపైకి వస్తున్నది. అయితే టెన్త్, ఇంటర్మీడియేట్‌లకు కాదు ఈసారి పాలిటెక్నిక్ కాలేజీలకు ఈ అవకాశం వస్తున్నది. పాలిటెక్నిక్ కాలేజీలలో తొలిసారిగా ఇన్‌స్టంట్ పరీక్షల విధానాన్ని ప్రవేశ పెట్టాలని సాంకేతిక విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. త్వరలో ఇది అమలులోకి రానున్నది. ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఇన్‌స్టంట్ పరీక్షలు నిర్వహిస్తారు. మూడు సంవత్సరాలు పాలిటెక్నిక్ కోర్సు చదివి ఒక్క సబ్జెక్టులో ఫెయిలైన విద్యార్థులు ఉపాధికి, ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. అటువంటి వారికి, వారిలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇన్‌స్టంట్ పరీక్షల వల్ల మేలు జరుగుతుందని సాంకేతిక విద్యాశాఖ భావిస్తున్నది. సాధారణంగా పాలిటెక్నిక్ చివరి సెమిస్టర్ పరీక్షలు మార్చిలో జరుగుతాయి. ఏప్రిల్‌లో ఫలితాలు విడుదల చేస్తారు. ఫలితాలు విడుదల చేసిన మరుక్షణమే ఇన్‌స్టంట్ పరీక్షలు టైంటేబుల్ విడుదల చేయాలని అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ పరీక్షలు ఆరు రోజుల పాటు ఉంటాయి. ఒక్క సబ్జెక్టులో ఫెయిల్ అయిన విద్యార్థులకే అవకాశం కల్పిస్తారు. కేవలం 45 రోజులలో మొత్తం ప్రక్రియ పూర్తి చేస్తారు. రాష్ట్రస్థాయి సాంకేతిక విద్యామండలి సెక్రెటరీ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఇందుకోసం సాంకేతిక విద్యామండలి పాలక సమావేశంలో తుదినిర్ణయం తీసుకుంటే సరిపోతుందని అధికారులు భావిస్తున్నారు. నిబంధనలు పూర్తిగా అధ్యయనం చేసి ఇన్‌స్టంట్ పరీక్షలకు ఏఐసీటీఈ అనుమతి అవసరం లేదని చివరికి తేల్చారు. కేవలం సాంకేతిక విద్యామండలి ఆధ్వర్యంలోని పాలకమండలిలో నామమాత్రంగా నిర్ణయం తీసుకుంటే సరిపోతుందన్న అభిప్రాయానికి వచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు ఇన్‌స్టంట్ పరీక్షల విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రతి ఏడాది పాలిటెక్నిక్ కోర్సులలో ఒక్క సబ్జెక్టులో తప్పిన వారు వేల సంఖ్యలో ఉంటున్నారు. మళ్లీ సెమిస్టర్ పరీక్షలు రాయాల్సి రావడం వారికి, బోర్డుకు కూడా భారం అవుతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇన్‌స్టంట్ పరీక్షల నిర్ణయానికి వచ్చారు. ఈ ప్రతిపాదన కొన్ని సంవత్సరాల నుంచి ఉన్నా కార్యరూపం దాల్చలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ ఆలోచన సాకారమవుతున్నది. ఇన్‌స్టంట్ పరీక్షల వల్ల విద్యాప్రమాణాలు పడిపోయే అవకాశం లేదని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఎంవీరెడ్డి తెలిపారు. ఈ విధానం విజయవంతం అవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిని డిగ్రీ కాలేజీల్లో కూడా ప్రవేశ పెట్టే విషయమై ప్రభుత్వం ఆలోచించే అవకాశాలు ఉన్నా-